# కర్నూలు | నంద్యాల వార్త

30 డిసెంబర్, 2024 సోమవారం పేజీలు 4


## బ్యారేజీ నీటి లీకేజీలు అరికట్టండి : జెసి డా.నవ్య

**: సుంకేసుల బ్యారేజీ ద్వార త్రాగు, సాగునీటిని సక్రమంగా అందించండి**

**: అధికారులతో కలిసి బ్యారేజ్ ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ డా.నవ్య**





**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త** : సుంకేసుల బ్యారేజీ ద్వార కర్నూలు జిల్లాలోని ప్రజలకు త్రాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా నీటిని అందించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సుంకేసుల బ్యారేజీని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సుంకేసుల బ్యారేజీలో చిన్నపాటి లీకేజీలు ఉన్నాయని వాటిని అరికట్టి జిల్లాలోని ప్రజలకు సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు కలవకుండా నీటిని నిల్వ ఉండేలా చర్యలు తీసుకొని జిల్లాలోని ప్రజలకు సక్రమంగా నీటిని అందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. 15 రోజుల లోపల ఈ లీకేజీలను అరికడుతామని ఇరిగేషన్ అధికారులు జాయింట్ కలెక్టర్ గారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఆర్డీవో, కేసి కెనాల్ డీఈ ప్రసాదరావు, ఏఈ భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వినతులు స్వీకరించిన.. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల, డిసెంబర్ 29,ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది భాధితులు, ప్రజల నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రాలు స్వీకరించారు.ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇల్లు, కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి వారి వ్యక్తిగత, సామూహిక, గ్రామ సమస్యలు వినతి పత్రాల ద్వారా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్వీకరించారు. జాతీయ రహదారి 167 రీ భాదితులకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు కానాల, రైతునగరం తదితర రైతులను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల రైల్వే స్టేషన్ ముందు చిరు వ్యాపారులకు రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చిరు వ్యాపార సంఘం నాయకులు తోట మద్దులు, మాదాల శ్రీనివాసులుకు ఎంపీ శబరి హామీ ఇచ్చారు. ఇలా ఎంపీ శబరి ఇంటికి వచ్చిన వారందరి వినతులు తీసుకొని కొన్ని సమస్యలు ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపారు. మరి కొన్ని వినతులు సంబందిత శాఖ అధికారులకు పంపారు. దశల వారిగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీ ఇంటికి వచ్చిన భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.



# భయం..లేదు..!

- రెవిన్యూ శాఖలో పెరిగిపోతున్న అవినీతి జాడ్యం
- వ్యవసాయ మార్కెట్ యార్డులో వసూళ్ల రాజా..!
- చిన్న చేపలకే వలలు పన్నుతున్నారని విమర్శలు
- ఏసిబి నిఘా సారిస్తేనే..అవినీతికి అడ్డుకట్ట..!



**అవును నిత్యం ఏసిబి అధికారులు దాడులు చేస్తూనే ఉన్నారు. కొన్ని నెల రోజుల వ్యవధిలో రెండు చోట్ల తమ ఉనికిని చాటుకోవడమే కాకుండా ఇద్దరు ఉద్యోగులు ఊచలు లెక్కలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరే.. మేమింతే.. మా దారి దొడ్డి దారి ఎవరికీ భయపడం.. అంటూ అవినీతి జాడ్యం కొందరు అధికారుల్లో పెరుగుతూనే ఉంది. నీళ్లలో చేపలు ఈదకుండా ఎలా ఉండలేవో..అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకోకుండా ఉండలేరనే డైలాగులు కూడా గతంలో వచ్చిన సినిమాలో వినబడుతుంది. అయితే ఉన్నతాధికారులకు తెలియకుండా కింది స్థాయి సిబ్బంది అమ్యామ్యాలకు కక్కుర్తి పడే అవకాశాలు ఉన్నాయా..? అంటే ఈ తాంబూలాల బాగోతం పైస్థాయి అధికారులకు కూడా తెలుసా.? తెలిసి అవినీతిని ప్రోత్సహిస్తున్నారా.? అనే ప్రశ్నలు వినబడుతున్నాయి. అదంతా ఒక ఎత్తయితే ఏదో అప్పుడప్పుడు తాము ఉన్నామంటూ పరుగులు పెడుతున్న ఏసిబి అధికారులకు బడా తిమింగళాలు కనబడవా..? అనే సందేహాలు కూడా ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.**

**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 29 ప్రభాత వార్త:**

**– రెవిన్యూలో పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్, విఆర్వో..**

**– తీరుమార్చుకోని అధికారి..!**

ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డిజిటల్ జూనియర్ అసిస్టెంట్, కోటేకల్ గ్రామ విఆర్వో ఇద్దరు లంచం తీసుకుంటూ.. ఏసిబి అధికారులు పట్టుకున్నారు. కోటేకల్ గ్రామానికి చెందిన తెలుగు రాముడు అనే వ్యక్తి తన స్థల విషయంలో వాల్యుయేషన్ సర్టిఫికేట్ కొరకు గత 15 రోజులుగా తిప్పుకుంటూ ఉండగా జూనియర్ అసిస్టెంట్, విఆర్వో బేరం కుదుర్చుకున్నారు. కొన్ని రోజులుగా తిప్పుకుంటూ ప్రస్తుతం డబ్బులు డిమాండ్ చేయడంతో ఆ బాధితుడు విసుగు చెంది ఏసిబి అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసిబి అధికారులు బాధితుడు జూనియర్ అసిస్టెంట్, విఆర్వోకు లంచము ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. అయితే ఆ రోజు అసలైన అవినీతి తిమింగళం తప్పించుకొని ఈ ఇద్దరిని పట్టించి పరారైనట్లు సమాచారం.

**– రెవిన్యూలో అధికారిదే రాజ్యం..!**

అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, ఉద్యోగులపై అవినీతి నిరోధకశాఖ అధికారులు దాడులు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మారడం లేదని చెప్పవచ్చు. రెవిన్యూ కార్యాలయంలో ఓ అధికారి రాజ్యమేలుతున్నాడు. విఆర్వోలను, సిబ్బందిని తన గుపెట్లో పెట్టుకొని తమ అనుకూలమైన వ్యక్తులకు మాత్రమే పనులు పూర్తి చేస్తున్నట్లు సమాచారం. అసలే ఆయనకు ముక్కుమీద కొపం ఎక్కువ..పైస్థాయి అధికారి కూడ ఆ అధికారికి ఏదైనా పని చెప్పాలన్నా కూడ భయమేనంటా..! ఎందుకంటే గత కొన్ని నెలల క్రితం రెవిన్యూ అధికారితో గొడవ పడి కొద్ది రోజులు సెలవు పై వెళ్లి తిరిగి రావడం జరిగింది. దీంతో ఆ అధికారి రెవిన్యూ కార్యాలయంలో తన మాటే శాసనంగా మారింది. దీంతో దరఖాస్తు దారుల నుంచి వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫైల్ కదలాలంటే.. రెవిన్యూ అధికారికి చేయి తడపాల్సిందే అంటున్నారు దరఖాస్తు దారులు.

**– రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కింది..!**

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మార్కెట్ యార్డు సూపర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా...

• వివరాలు 2లో

## భక్తులతో పోటేత్తిన మల్లన్న క్షేత్రం..!

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్29, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్య క్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని కిటకిటాలాడింది. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసి పోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు. ఎక్కడ చూసి భక ్తులు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటూ స్వయనా ఏర్పాట్లపై భక్తులతో ముఖాముఖి సంబాషించారు.





## నిబంధనలు పాటించని.. ప్రైవేట్ వెంచర్లు..!

- హైవే రహదారి వద్ద వెలసిన ఒక ప్రైవేట్ వెంచర్
- ఎన్‌ఏ పర్మిషన్ లేకుండా యథేచ్ఛగా ప్లాట్ల విక్రయాలు
- ఆలూరులో అమాయక ప్రజలను మభ్యపెడుతూ రియల్ ఎస్టేట్ దందా ..

**ఆలూరు పట్టణంలోని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్లాట్లు విక్రయిస్తూ ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ భారీగా దండుకుంటున్నారు. అలాగే ప్రధానంగా నేషనల్ హైవే 167 ఏర్పడడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా సాగుతోంది. అలాగే అధికారుల అండదండలతో డీటీసీపీ వెంచర్లు ప్లాన్లు లేకుండా ప్లాట్లను జోరుగా విక్రయిస్తున్నారు. అయితే ఎలాంటి రహదారి లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ అధికారులు అండదండలతో ప్లాట్లు విక్రయిస్తున్నారని, గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల ఆమోదం లేకుండా అమాయక ప్రజలను మోసగిస్తూ వెంచర్లువేసి జోరుగా విక్రయిస్తున్నారు.**

**ఆలూరు రూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్‌లో కేవలం గజల్లో మాత్రమే ప్లాట్లను వి క్రయించాల్సి ఉండగా అలాగే గ్రామ పంచాయతీ, రెవెన్యూ అండదండలతో అన్ని అనుమతులు పొందామంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంచర్‌లో పది శాతం భూమిని ప్రజా అవసరాల నిమిత్తం కేటాయించాల్సి ఉండగా వెంచర్ చివరి భాగంలో నిబంధనలకు విరుద్ధంగా పది శాతం భూమిని కేటాయించారని ప్రభుత్వానికి దొంగలెక్కలు చెబుతూ ప్రైవేట్ వెంచర్‌లో ప్లాట్లను అమ్ముకోవడంతో ప్రజలు మోసపోతున్నారు. అదే విధంగా రెవెన్యూ అధికారులు ఎన్ఏ ప్రకారం వెంచర్‌లో డ్రైనేజీకి



సంబంధించి అలాగే పార్క్, స్కూల్‌కు ఎలాంటి స్థలం కేటాయించకపోవడంతో చర్యలు తీసుకోవాల్సి ఉంది. అయితే ఇటు రెవెన్యూ అధికారులు అటు గ్రామ పంచాయతీ అధికారులు మామ్ముళ్ల మత్తులో ఉన్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వెంచర్ లోని 30 అడుగుల రోడ్డును ఏర్పాటు చేయాల్సి ఉండగా అటువంటిదేమి లేకుండా, ప్రభుత్వ నిబంధనలు..

• వివరాలు 2లో

## క్రైమ్ రేట్ తగ్గింది : ఎస్పీ బిందు మాధవ్

**: పోలీసుల సమర్థవంతమైన పనితీరు కారణం**

**: గత ఏడాదితో పోల్చితే 35.85 తగ్గిన నేరాలు**



**కర్నూలు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గిందని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గిందని ఆయన వివరించారు. ఈ ఏడాది లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులను పరిష్కరించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినట్లు ఆయన వివరించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఎస్పీ బిందు మాధవ్ శాంతి భద్రతలకు సంబంధించి వివరించారు. పోలీసుల నివేదిక ప్రకారం నేరాల గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి 2023లో నమోదైన కేసులు 7,877 నమోదు కాగా, 2024లో 5,053కేసులు నమోదు అయినవి. 2024 లో 35.85 శాతం ఈ సంవత్సరం క్రైమ్ రేట్ తగ్గినట్లు ఎస్పి మాధవ్ ప్రకటించారు . హత్యలు హత్యయత్నాలు కూడా కంట్రోల్ అయ్యాయన్నారు. 2023 లో38 హత్యలు జరుగగా, 2024లో 31 హత్యలు జరిగాయన్నారు. 2023 లో 48 హత్యాయత్నం కేసులు నమోదమూగా, 2024లో 39 హత్యాయత్నం కేసులు నమోదయాయన్నారు. 2024లో 15 కిడ్నాప్ కేసులు నమోదు అయినట్లు వివరించారు. 2024 లో మొత్తం ప్రాపర్టీ రూ. 5,65,02791 కోల్పోయింది. రికవరీ రూ.3,67,54,902 (65.05శాతం) రికవరీ చేయడమైనది. 2023లో 149 కేసులునమోదు అయినవి, 2024లో138కేసులు నమోదు అయినాయి. గత సంవత్సర తో పోల్చుకుంటే తగ్గుముఖం పట్టాయి. 2023లో 27 పగటి దొంగతనాల కేసులు నమోదు కాగా, 2024లో 25 కేసులు నమోదు అయినాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే 7.41 తగ్గుముఖం పట్టాయి. 2023లో 122 రాత్రి దొంగతనాల కేసులునమోదు కాగా, 2024లో 113 కేసులు నమోదు అయినాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే7.83 తగ్గుముఖం పట్టాయి. 2023లో 499రోడ్డు ప్రమాదాలు, 2024 లో 523ప్రమాదాలు జరిగాయి. బ్లాక్ స్పాట్‌ల గుర్తించి శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నాము. మహిళల పై నేరాలు నియంత్రించడంలో కూడా పోలీస్ వ్యవస్థ బాగా పనిచేస్తుందని గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మహిళపై అఘాయిత్యాలు తగ్గాయని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. 2023లో 1 వరకట్న మరణం కేసు, 2024లో 1 వరకట్న మరణం కేసు నమోదు అయినది. 2023 లో 12 అత్యాచార కేసులు, 2024లో 10 కేసులు నమోదు అయినవి.2023 లో 22 పోక్సో గ్రేవ్ కేసులు, 2024లో 30 పోక్సో గ్రేవ్ కేసులు నమోదు అయినవి. 2023 లో 22 పోక్సో నాన్ గ్రేవ్ కేసులు, 2024లో 32 పోక్సో నాన్ గ్రేవ్ కేసులు నమోదు అయినవి. 154 బాలికల మిస్సింగ్ కేసుల్లో 147 చేధించాం. 244 మహిళల మిస్సింగ్ కేసుల్లో 232 చేధించారు. సైబర్ నేరాల విషయంలో 2023లో 41 కేసులు, 2024లో 104 కేసులు నమోదుఅయినాయి. రూ. 56,37,000/ఫిర్యాదుదారుల ఖాతాలకు రీఫండ్ చేయబడింది.మొత్తం 2,10,00,000/వివిధ బ్యాంకుల్లో స్తంభింప చేశారు. లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయించి అధికారులు రికార్డ్ నెలకొల్పారు. 2024లో 4 విడతలు గా జరిగిన లోక్ అదాలత్ లో 3220 కేసులను పరిష్కరించడం జరిగింది. కర్నూలు జిల్లా కు 3 వ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే 3 వ స్థానం , 4 వ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే మొదటి స్థానం లభించింది. మొబైల్ రికవరీ మేళాలో బాధితులు పోగొట్టుకున్న మొత్తం 587 మొబైల్స్ ఫోన్ల ను రికవరీ చేసి రికవరీ మేళాలో బాధిత ప్రజలకు అందజేశారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ .

## పర్యాటకరంగ అభివృద్ధికి.. కృషి చేయండి

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక మండలి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం చంద్రమోళి, డిఈ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా



ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కొత్తగా సంత జూటూరును టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. సంత జూటూరు నుండి ఓంకారం, వైయస్సార్ స్మృతి వనం, నంద్యాల జిల్లాను కలుపుతూ టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవుకు బోటింగ్, రెస్టారెంట్ నిర్వహణకు టెండర్లు పిలిచి ఖరారు చేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు పాత బకాయిల వసూళ్లకు చివరిసారిగా నోటీసులు ఇచ్చి చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులలో బోట్లలో ప్రయాణానికి సంబంధించి తొమ్మిది రకాల అనుమతులు తీసుకోవాలని సంబంధిత అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిద్దేశ్వరం నుండి సోమశిల సింగోటం జాతరకు బోట్లలో వెళ్తున్నారని అనుమతులు లేని బోట్లలో ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం వుందని సంబంధిత నిర్వాహకులను హెచ్చరించాలన్నారు. బిల స్వర్గం, వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఏపీ టీడీసిఅధికారులు ఆదేశించారు. ప్రతి టూరిజం ప్రదేశాలలో గిరిజనుల ఉత్పత్తుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఏడు టూరిజం సర్క్యూట్ డెస్టినేషన్ లను వెబ్సైట్లో ఏపీటీడీసీ లింకుతో అనుసంధానం చేయాలన్నారు. గండికోట, అహోబిలం, ఓర్వకల్ ఎయిర్పోర్ట్ లో టూరిజం సర్క్యూట్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## టేకు కలప అక్రమ స్మగ్లింగ్‌పై.. ఇంటి దొంగ..!?

**: 6 నెలల క్రితం జరిగిన సంఘన ఆలస్యంగా వెలుగులోకి**

**: ఆంధ్రప్రదేశ్ పిసిసిఎఫ్, ఎన్ఎస్‌టిఆర్ ఎఫ్‌డికి ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం**

**: 200లకు పైగా టేకు చెట్లు నరికారంటూ జోరుగా చర్చలు**

**: ఆ రేంజ్ అధికారిని తప్పించే ప్రయత్నంలో అటవీశాఖ ఉన్నత అధికారులు**

**: అటవీశాఖలో నిఘా విభాగం, విజిలెన్స్ అధికారుల మౌనం ఎందుకు**







**అడవులను సంరక్షణ చేసి పర్యావరణంను కాపాడే విదంగా అటవీశాఖ అధికారులు విధి నిర్వహణలో ఆలసత్వం వహించారు. అని చెప్పడానికి ఇదే నిదర్శనం. సినిమాలను తలపించే విదంగా నల్లమల అటవీ ప్రాంతంలో 12 సంవత్సరాల తర్వాత టేకు కలప స్మగ్లింగ్‌పై అక్రమార్కులను పట్టుకోవాల్సిన అటవీశాఖ అధికారులు ఎందుకు నిర్లక్ష్యదొరణిగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అటవీశాఖ అధికారులకు విషయం తెలసినా.. మౌనం ఎందుకు పాటిస్తున్నారు. ఇంటి దొంగలను తప్పించే ప్రయత్నంలో ఏ అధికారి ఉన్నారు. అక్రమ టేకు కలప స్మగ్లింగ్‌పై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం...**

**ఆత్మకూరు, డిసెంబర్29, ప్రభాతవార్త:**

శ్రీశైలం, నాగార్జున సాగర్ పెద్దపులుల అభయారణ్యంలో గత 12 సంవత్సరాల నుంచి చీమ కూడ దూరే పరిస్థితి లేని విదంగా అడవులను సంరక్షణ చేసి వన్యప్రాని జాతిని అభివృద్ది చేశారు.

2లో

## కష్టపడే వారికి పార్టీలో పదవులు వస్తాయి

**– వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

వైఎస్సా ్రర్‌సీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులుగా నియమితులైన వారు, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా బీసీ విభాగ అధ్యక్షులుగా నియమితులైన రాఘవేంద్ర నాయుడు వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలతో సత్కరించారు. అనంతరం వారితో మాట్లాడుతూ పార్టీల కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయని పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు.



# 51వ మెగా వైద్యశిబిరం విజయవంతం

**-రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసిన గురురాజ విద్యాసంస్థల డైరెక్టర్**
**-10 ఎకరాల స్థలాన్ని ప్రజల కోసం వినియోగిస్తున్నట్లు డైరెక్టర్ల ప్రకటన**



**నంద్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** కోవెలకుంట్ల తాలూక సంజామల మండలం మంగపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో 51వ మెగా వైద్యశిబిరం విజయవంతం చేశారు. ఈశిబిరం శ్రీరుగురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డా.పి దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి గురురా ఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పెద్దిరెడ్డి మౌలాలిరెడ్డి, పెద్దిరెడ్డి షేక్షావలిరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరికి సేవ చేసేందుకు గొప్ప అవకాశం కల్పించిందని వారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇప్పటికి వైద్యానికి కనీసం ఖర్చుపెట్టలేని స్థితిలో ప్రజలు నివసిస్తున్నారని ఆ విషయాన్ని గమనించి ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశామని, ప్రజల సంక్షేమం కోసమే గురురాజ విద్యాసంస్థలు వెన్నంటు ప్రజలతో ఉంటామని తెలిపారు. నిరుపేదలకు సేవ చేసే అదృష్టం ఆ భగవంతుడు ఇలా కల్పించారన్నారు. ప్రజల కోసం 10 ఎకరాల



స్థలాన్ని పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తున్నామన్నారు. ఇందులో కార్పొరేట్‌స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజు పేదల వైద్యశిబిరంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈవిధంగా జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకునేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. 51వ మెగా వైద్యశిబిరంలో 1400 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు వెల్లడించారు. ఈఉచిత వైద్యశిబిరంలో వచ్చిన ప్రజలకు గుండెజబ్బులు, బీపీ, షుగర్, మోకాళ్ళనొప్పులు, కంటివ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, దంతవ్యాధులు, చర్మవ్యాధులకు వైద్యసేవలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈశిబిరం ఏర్పాటు చేసిన గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేతలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి..



**ఎమ్మిగనూరు క్రైం, డిసెంబర్ 29 ప్రభాత వార్త:** మెరుగైన విద్య,వైద్యం ఉపాధి హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, ఈనెల 30, 31వ తేదిల్లో నిర్వహించే ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్‌యాదవ్‌లు హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. 2014లో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ ఇవ్వకుండా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను పసిగట్టి ఉపాధి హక్కుల కోసం పాలకులను ప్రశ్నించే విధంగా చైతన్యం కావాలని వారు పిలుపునిచ్చారు. **-నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక..!** ఆదివారం జరిగిన ఏఐవైఎఫ్ కర్నూలు నగర 10వ మహాసభల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు ప్రకటించారు. నగర అధ్యక్షులుగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా మిథున్ రాజు, కార్యదర్శిగా షాలెం యువరాజు, కోశాధికారిగా జక్కయ్యలతో పాటు మరో 15మందిని మండల కౌన్సిల్ సభ్యులుగా, నందవరం మండల సమితి అధ్యక్షులుగా ప్రదీప్, ఉపాధ్యక్షులుగా దేవరాజు, ఎం.రాజు కుమార్, ప్రతాప్, కార్యదర్శిగా నరసింహులు, సహయ కార్యదర్శిలుగా నవీన్, చిన్న, చరణ్, కోశాధికారిగా ధర్మానలతో పాటు 29 మందిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే పార్థసారథి ఆశయాలకు అడ్డుపడుతున్న వైసిపి కౌన్సిల్ సభ్యులు..!



**ఆదోని అర్బన్,డిసెంబరు 29,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆశయాలకు వైసిపి కౌన్సిల్ సభ్యులు అడ్డుపడుతున్నారని బిజెపి కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం ఎమ్మెల్యే పార్థసారథి కష్టపడి పనిచేస్తుంటే వైసిపి పార్టీ కౌన్సిల్ మాది ఉంది మేము తలుచుకుంటేనే అభివృద్ధి జరుగుతుందని వైసిపి పార్టీ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు పదేపదే చెబుతున్నారని అలాంటప్పుడు మొన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బిజెపి అనుబంధ సభ్యులు ఉన్నటువంటి వార్డులో పనులను వాయిదా వేయడం ఆదోని అభివృద్ధికి సహకరించడం అవుతుందా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ 42వార్డులలో అభివృద్ధి జరిగితేనే అభివృద్ధి జరిగినట్టు అవుతుంది కానీ కేవలం వైసిపి కౌన్సిలర్లు ఉన్న వార్డులు మాత్రమే అభివృద్ధి చెందితే మున్సిపాలిటీ అభివృద్ధి చెందదన్నారు. గత ప్రభుత్వంలో మాట్లాడే స్వేచ్ఛ లేకపోయిందని ఇప్పుడు ఎమ్మెల్యేగా డాక్టర్ పార్థసారథి గెలిచిన తర్వాత అందరికి మాట్లాడే స్వాతంత్ర్యం వచ్చిందని మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు నోటికి ఏదొస్తే అది మాట్లాడుతూ ఎమ్మెల్యేని విమర్శలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని లలితమ్మ ఎద్దేవ చేశారు. వైసిపి కౌన్సిల్ సభ్యులందరు విజ్ఞతతో ఆలోచించి ఆదోని అభివృద్ధికి,ఎమ్మెల్యే పార్థసారథికి సహకరించాలన్నారు. కేవలం బిజెపి కౌన్సిలర్లు ఉండడం మేము చేసి తప్పా అని ఆమె ప్రశ్నించారు.

## ప్రభాకర్ మిరప సీడ్స్‌తో అధిక దిగుబడులు



**దేవనకొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్‌తో అధిక దిగుబడులు రైతులు సాధించుకోవచ్చని పిహెచ్‌ఎస్ కంపెనీ ప్రతినిధులు కిరీటి,మురళీకృష్ణలు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన దేవనకొండ గ్రామ శివారులో దర్గయ్య అనే రైతు మిరప పంట పొలంలో పిహెచ్‌ఎస్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ వెంకటసాయి ట్రేడర్స్ వేణు,శివల ఆద్వర్యంలో క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌ఎస్ కంపెనీకి చెందిన విక్రాంత్,ముకుంద మిరప సీడ్స్ అనే రకములకు చెందిన మిరప పంట అధిక దిగుబడుల క్షేత్ర ప్రదర్శన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విరగ కాసిన మిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడుతూ నూతన వంగడాలైన్ విక్రాంత్,ముకుంద అనే రములకు చెందిన మిరప సాగు చేసిన రైతులకు ఎకరాకు 40నుండి 65క్వింటాళ్ళ వరకు పంట దిగుబడి వచ్చిందన్నారు. దర్గయ్య అనే రైతు మొదటి కోతలోనే 48క్వింటాళ్ల దిగుబడి సాధించడం జరిగిందన్నారు. అన్ని రకముల కూరగాయలకు చెందిన నాణ్యమైన విత్తనాలు పిహెచ్‌ఎస్ కంపెనీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎస్ సిబ్బంది మహేష్,శివ,హరి, వీరేష్, రైతులు పాల్గొన్నారు.

## పేదప్రజలకు అండ-సిపిఐ జెండా..!

**:- సామాజిక సేవా కార్యక్రమాలే సిపిఐ లక్ష్యం**
**:- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**



**పత్తికొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమాలే సిపిఐ లక్ష్యమని పేదప్రజలకు అండగా సిపిఐ జెండా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పనలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ వందేళ్ల సిపిఐ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజాపోరాటాలను చేస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం వలన ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమవుతుందన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. పత్తికొండలో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకు సిపిఐ నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పనకు విజ్ఞప్తి చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 50మంది రక్తదానం చేసినట్లు రాజాసాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, సురేంద్రకుమార్, కృష్ణయ్య,పెద్ద ఈరన్న,ప్రజాసంఘాల నాయకులు నెట్టికంటయ్య, రంగన్న, గిడ్డయ్యగౌడ్, రాజప్ప, హనుమేష్,అల్తాఫ్, నజీర్,శివ,విజయ్, రవి,ఉపేంద్ర,సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా సిపిఐ శతజయంతి పండుగ సంబరాలు

**- ఎర్ర దండుతో పట్టణ పురవీధుల గుండా ర్యాలీలు,నృత్య ప్రదర్శనలు**
**- బిజెజి .. కూటమి ప్రభుత్వ పాలనలపై విరుచుకుపడ్డ రాష్ట్ర నేతలు**
**- ఊరూరా.. వెలిసిన బెల్టు షాపుల బెల్టు ... ఎక్కడ తీసారూ..!**




**కోడుమూరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త :** వందేళ్ల సిపిఐ జయంతి ఉత్సవాల పండుగ ఆదివారం కోడుమూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. గత వారం రోజుల నుంచి ఇక్కడి సిపిఐ పార్టీ నాయకులంతా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తూ వచ్చారు. ఉత్సవాల సందర్భంగా స్థానిక పాతబస్టాండులో ఎర్రజెండాలతో ఎరుపు మయం చేశారు. ఉదయం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ కార్యక్రమాలకు ఆయా గ్రామాల నుంచి సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులు,నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు భారీగా తరలొచ్చారు. ఈ వేడుకలను హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్ర సిపిఐ నేతలు పి.రామచంద్రయ్య,భీమలింగప్ప,గురుదాస్‌లకు స్థానిక సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,బి.రాజు,దోనిశేషుకుమార్,మద్దూరు రాముడు,మునుస్వామి,దుళ్ల భాస్కర్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా కామ్రేడ్లు భార్యీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అడుగడుగునా ఎర్ర దండు కళాకారుల నృత్యాలు,ఆట పాటలు,డప్పు చప్పడితో,నినాదాలతో కామ్రేడ్లు ఊగి పోయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండు ఆవరణంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. సభలో రాష్ట్ర సిపిఐ నేత పి.రామచంద్రయ్య ప్రసంగం ఎంతో ఆకట్టుకుంది. భారత దేశ చరిత్రలో వందేళ్ల చరిత్ర కల్గిన పార్టీ సిపిఐ పార్టీకే దక్కిందన్నారు. 1925,డిసెంబర్ 26న సిపిఐ పార్టీ ఆవిర్భవించందన్నారు. ఆనాడు ఉన్న బ్రిటీష్ ప్రభుత్వ నియంతృత్వ పాలనను అంతమొందించేందుకు సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి ప్రాణా త్యాగాలు చేసిన పోరాటపటిమలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఆ తరువాత సిద్ధించుకున్న భారతదేశాన్ని అప్పటి నుంచి నేటి వరకు పాలించిన పాలక వర్గాలంతా దాచుకోవడం,దోచుకునేందుకే పాలన సాగించడంతో దేశ పరిస్థితి ఆశించిన మేరకు పురుగోతి సాధించలేక పోతుందని విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం మతోన్మాదులతో చేతులు కప్పి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాలనంతా ఆదాని,అంబానీల ఆర్థిక ప్రయోజనాలకే సాగిస్తున్నారని విమర్శించారు. అందుకే దేశంలో అన్ని రంగాలన్నీ అదోగతి పాలుచేస్తోందన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌లో కూడా కూటమి ప్రభుత్వం బిజెపి పాలనా విధానాలనే ఎంచుకుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయడం లేదని, ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలతో మోసగించందని ఆరోపించారు. నేడు ఆ ప్రభుత్వ పని తీరు అంతా పాత సీసాలో కొత్త సారాలా ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని మర్చి ప్రజాజీవితాలను చిన్నాబిన్నం చేసేందుకు ఊరూరా.. సందులు ...గొందుల్లోను మద్యం వ్యాపారాలు సాగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బిల్టు షాపులపై బెల్టు తీస్తామన్న కూటమి ప్రభుత్వం ఎక్కడ తీసిందని ప్రశ్నించారు. అందుకే పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాల ద్వారానే ప్రజాభివృద్ధి సాధించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆ దిశగా కామ్రేడ్లు పోపరాటాలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,చేనేత కార్మిక సంఘం నాయకులు మాధవస్వామి,విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి, మధు,చిన్న వోబులేషు,గడ్డం నాగరాజు,పెద్దయ్య,బజారి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఆగ్లమాధ్యమ జీఓను రద్దుచేయాలని కోరడం దుర్మార్గమైన ఆలోచన

**కర్నూలు విద్య, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో పాల్గొన్న న్యాయకోవిధులు, రాజకీయ నాయకులు తెలుగు రచయితలు అందరు మూకుమ్మడిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆగ్లమాధ్యమం అమలు జీవో నం.85ను రద్దుచేయాలని కోరటడం అత్యంత దుర్మార్గమైన ఆలోచన అని బహుజన టీచర్స్ అసోసియేషన్ వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీలో ఏమాత్రం మానవత్వం ఉన్నా, అభ్యుదయ ఆలోచనలు ఉన్నా ఆంగ్లంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని పాలకులపై ఒత్తిడి తేవాలి అంతేకాని ఆంగ్లమాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే రద్దుచేయాలనే కోరె నైతికహక్కు మీకుందా? మహాసభల్లో పాల్గొన్న న్యాయకోవిధుల పిల్లలు రాజకీయ నాయకులు పిల్లలు తెలుగుబాషా రచయితల పిల్లలు ఏమాధ్యమంలో ఏ కార్పొరేట్ స్కూల్స్‌లో చదివారో ప్రస్తుతం ఏ దేశంలో ఉంటున్నారో దేశ ప్రజలకు తెలియజేస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అణగారిన వర్గాల (బహుజనులు) పిల్లలు ఆంగ్లమీడియంలో చదవడం మూలంగా మీకొచ్చే నష్టమేంటో ప్రజలకు చెప్పండి. మీకు చేతనైతే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడ తెలుగుమీడం అమలుచేసేవిధంగా పాలకులపై మీ రాజకీయపలుకుబడిని ఉపయోగించి ఒత్తిడి చేయండి. ఇంకెంతకాలం మనువాద ఆలోచనలతో బహుజనులకు భాషల పేరుతో భయపెట్టి ఆంగ్లమాధ్యమానికి దూరం చేస్తారు. ఒకవైపు ప్రభుత్వాలే ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ పాఠశాలలను నాశనం చేస్తు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నారన్నారు. అందుకే కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, విద్యపేరుతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడానికి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పోరాటం చేయాలని బిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు డి రామశేషయ్య కోరారు.


## మంచి పనులు చేస్తే మనశ్శాంతి ఉంటుంది..!

**:- చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు**



**చిప్పగిరి,డిసెంబరు 29,ప్రభాతవార్త:** ప్రజలకు మంచి పనులు చేస్తే మనశ్శాంతి ఉంటుందని చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ జయమ్మ ఆద్వర్యంలో 2025నూతన క్యాలెండర్‌ను గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,చిన్నతనం నుండి మంచి అలవాట్లతో మంచి పనులు చేసి గౌరవం పెంపొందించుకోవాలని కోరారు. గ్రామంలో అందరు ఐకమత్యంతో అభివృద్ధికి ఒకరికొకరు తోడ్పాటును అందించుకోవాలన్నారు. అప్పుడే మనం అభివృద్ధి చెందటం,మన గ్రామం అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. సియోను ప్రార్థన మందిరంలో దైవ సేవకులు టి జయమ్మ,రాజు సేవలు హర్షించదగ్గ విషయమన్నారు. మున్ముందుకు ఇంకా ఎన్నో దైవ సందేశాలను వినిపించి శాంతి మార్గంలో నడిపించుటకు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి గ్రామ ప్రజలు,సియోను ప్రార్థన మందిరం క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు



**పత్తికొండ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని 70వ బూత్ ఇంచార్జ్,తెదేపా ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు ఉచ్చీరప్ప అన్నారు. ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలో తెలుగుతమ్ముళ్లు ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా సభ్యత్వం చేసుకుంటే అండగా ఉంటుందని కావున ప్రతిఒక్కరు తెదేపా సభ్యత్వం తీసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఏదైన అనుకోని ప్రమాదం జరిగితే రూ.5లక్షల వరకు ప్రమాదభీమా వర్తిస్తుందన్నారు. టిడిపి అభిమానులు,కార్యకర్తలు,సానుభూతిపరులు సభ్యత్వానికి భారీగా తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆలమూరు ఆరోగ్యకేంద్రానికి త్రాగునీటి సౌకర్యం



**రుద్రవరం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి త్రాగునీటి సౌకర్యం కల్పించారు. గతంలో ఈ ఆరోగ్యకేంద్రానికి పంచాయితీ అధికారులు పైపులైన్ ద్వారా నీటి కల్పించారు. అయితే నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఆరోగ్యకేంద్రానికి కేంద్ర ప్రభుత్వ నిధులతో 2 బోరుబావులను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో ఆదివారం ఆరోగ్యకేంద్రంలో బోర్‌వెల్ వాహనం ద్వారా రెండు బోరుబావులను వేశారు. దీంతో ఆరోగ్యకేంద్రానికి తాగునీటి సమస్య తీరడంతో ఆరోగ్యకేంద్ర సిబ్బంది హార్షం వ్యక్తం చేశారు.

## 31వకే ఎన్టీఅర్ భరోసా పెన్షన్ పంపిణీ



**వెలుగోడు,డిసెంబరు29,ప్రభాతవార్త:** వెలుగోడు మండల ంలో ఉన్నతాధికారుల అదేశాల మేరకు జనవరి 1వతేది పంపిణీ చేయాల్సిన ఎన్టీఅర్ భరోసా పెన్షన్ డిసెంబరు 31వ తేదిన పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ మధుసుధన్‌రెడ్డి అదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెన్షన్ లబ్ధిదారులు 31వతేది అందరు మీ ఇంటి వద్దనే ఉండాలని అయన సూచించారు. మంగళవారం ఉదయానే సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ పంపిణీలో ఎవరైన అలసత్వం వహిస్తే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్‌దారులు అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకొని 31వతేది పూర్తి స్థాయిలో పంపిణీ జరిగే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## జోనల్‌స్థాయి పోటీలలో సత్తా చాటిన విద్యార్థి రంగస్వామి



**ప్యాపిలి డిసెంబరు29(ప్రభాతవార్త):** కర్నూలులోని గుడ్ షెపర్డ్ స్కూల్‌లోఇంగ్లీషు మీడియం యుపి పాఠశాల విద్యార్థులకు జోనల్ స్థాయిలో నిర్వహించిన అబాకస్ లెవల్ వన్ పోటిలలో వి.లక్ష్మిరెడ్డి ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థి జి.రంగస్వామి మూడవ స్థానంలో నిలిచి విజయం సాధించారు. గణితశాస్త్రంలో నిర్వహించే అబాకస్ లెవల్ వన్ పోటిలలో ప్రతిభను కనపరిచిన విద్యార్థి రంగస్వామిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి.సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి.ఇనాయతుల్లా, ఉపాధ్యాయులు ఎస్.రహంతుల్లా, వెంకటలక్ష్మి, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు,ప్రయాణికుల సమస్యకు పరిష్కారం చూపాలి



**హొళగుంద,డిసెంబరు 29,ప్రభాతవార్త:** రైతులు,ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కార మార్గం చూపాలని 56ఆయకట్టు(డి.పి)మెంబర్ రారాయి యల్లప్ప అధికారులకు విన్నవించారు. హొళగుంద నుండి వన్నూరు క్యాంప్ వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. తుంగభద్ర కాలువ(ఎల్‌ఎల్‌సి) ఆయకట్టు(డి.పి) మెంబర్ 56ఆయకట్టు దగ్గర నూతన నిర్మాణ రోడ్డు పనులు జరుగుతున్నాయి. రైతులు,వ్యాపారస్తులు తాము పండించిన పంటను శిరుగుప్పకు ఈ రోడ్డు మార్గాన లారీలు,ట్రాక్టర్ల ద్వారా అమ్మకానికి తరలిస్తారు అలాగే తమ పంట పనుల కోసం పొలాలకు ఆటోలు,ద్విచక్ర వాహనాలు,ఎద్దులబండ్లతో ఈ రోడ్డు నిత్యం ప్రయాణ రాకపోకలు నిర్వహిస్తుంటారు. కావున 56ఆయకట్టు(డి.పి) రోడ్డు మార్గంలో ఉంది ఆయకట్టు లోపలి భాగంలో రాళ్లు,ముళ్లకంపలు,చెత్తాచెదారం నిండుకుని ఆయకట్టుకు ప్రవహిస్తున్న నీటి పైపులకు రంధ్రం ద్వారా నీరు బయటకు వస్తున్నాయి. దీంతో ప్రజలు,రైతుల రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారింది. అలాగే పక్కనే ఉన్న రైతు పంట పొలాల్లోకి నీరు చేరుకుని పంటలు దెబ్బతినకముందే సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టర్లను రైతులు,ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 56ఆయకట్టు(డి.పి)మెంబర్ రారాయి యల్లప్ప రైతులు,ప్రజలతో అక్కడికి చేరుకుని అధికారులకు,కాంట్రాక్టర్లకు విషయం తెలియజేశారు. అధికారులు ఇందుకు సానుకూలంగా స్పందించి మీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈయన వెంట ఆర్ లక్ష్మణ్,జంబపుర బసవ,శరణం,టిడిపి యువ నాయకుడు రారాయిఇ సిద్ధు,ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు నాగశేనారెడ్డి సోదరుడు గుండెపోటుతో మృతి

**- జెడ్పీటిసి జగదీశ్వరెడ్డి, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి సంతాపం**



**పగిడ్యాల, డిశంబరు 29,ప్రభాతవార్త:** పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు మునిమందగారి నాగశేనారెడ్డి సోదరుడు మునిమందగారి మద్దిలేటిరెడ్డి (48) గుండె పోటుతో అదివారం మృతి చెందారు. పొలం పనులకు వెళ్తున్న నేపథ్యంలో గుండెపోటురావడంతో మద్దిలేటిరెడ్డి అమస్మారకస్థితిలో పడిపోయాడు. పొలం వెళ్తున్న కొందరు గమనించి మద్దిలేటిరెడ్డి సోదరుడు నాగశేనారెడ్డికి సమాచారం ఇచ్చారు. హుటాహుటీన సంఘటనా స్థలంవెళ్లి పరిశీలించారు. కన్నీరుమున్నీరయ్యారు. మద్దిలేటిరెడ్డిని స్థానిక ఆర్‌ఎంపి డాక్టర్ వద్దకు తరలించారు. పరిశీలించిన అనంతర మృతి చెందినట్లు నిర్ధారించడంతో కుటుంబసభ్యులు కన్నీటిపరయంతమయ్యారు. మద్దిలేటరెడ్డి భౌతికకాయాన్ని స్వగృహానికి తరలించారు. మద్దిలేటిరెడ్డి భార్య13యేళ్ల క్రితం మృతి చెందింది. ఈయనకు ఇద్దరు కుమారులు మనోహర్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డిలు ఉన్నారు. మద్దిలేటిరెడ్డి మృతి చెందినట్లు సమాచారం తెలియడంతో జూపాడుబంగ్లా జెడ్పీటిసి జగదీశ్వరెడ్డి, పగిడ్యాల మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, ముచ్చుమర్రి సర్పంచ్ ఆంజనేయులు, లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జునరెడ్డి వైసిపి నాయకులు కొకిల రమణారెడ్డి, కోస్గి తిరుమలేశ్వరెడ్డి. రమణబాబు పలువురు మద్దిలేటిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళ్లుఅర్పించారు. మద్దిలేటిరెడ్డి మృతికి సంతాపం తెలియజేయడంతో పాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

## దేవరగట్టులో ప్రత్యేక పూజలు



**హొళగుంద,డిసెంబరు 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దేవరగట్టులో ఎత్తైన కొండల్లో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు స్వామి వారికి అభిషేకం,అర్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. చిన్నారులు,మహిళలు,భక్తులు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. ఆలయ నిర్వాహకులు విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

## మాతృబాషను పరిరక్షించుకోవడం మన ప్రస్తుత కర్తవ్యం



**కర్నూలు విద్య, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మాతృభాషను పరిరక్షించుకోవడం మన ప్రస్తుత కర్తవ్యమని వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రధాన అంశాలమీద ప్రసంగించడం చాలా ముదాహమని క్లస్టర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఆచార్య సాయి గోపాల్ తెలిపారు. మేజర్ తెలుగు సెకండ్ ఇయర్ విద్యార్థులు ప్రవల్లిక శ్వేత, సలిమా తెలుగు ఉష మహేష్, ఖాజా అనే విద్యార్థులు కథ కవిత అనే అంశాల మీద ఈ సదస్సులో శిక్షణ తీసుకున్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కార్యనిర్వాహక అధ్యక్షులు ఆచార్య యార్లగడ్డ ప్రసాద్ సభాధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు దర్శకులు కృష్ణ చేత జ్ఞాపికలు ప్రశంస పత్రాలు తీసుకున్నారని డా.పార్వతిదేవి తెలిపారు. ఈసదస్సు తెలుగు భాష పట్ల సాహిత్యం పట్ల తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని మాతృభాషను పరిరక్షించుకోవడం మన ప్రస్తుత కర్తవ్యమని ఈసదుస్సులో పాల్గొనడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు, అధ్యాపకులకు క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా.దేవికారాణి అభినందనలు తెలిపారు.

# మెడికల్.. దందా..!



- నమ్మకం ముసుగులో భారీ మోసం
- బ్రాండ్ మందుల పేరుతో జనరిక్ మందులు
- అమాయక ప్రజలకు అంటగడుతున్న మార్కెట్‌లో మందులు
- మందుల కొనుగోలుకు బిల్లులు ఇవ్వని నిర్వాహకులు
- విచ్చలవిడిగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు
- మామ్ముళ్ల మత్తులో డ్రగ్స్ అధికారులు

**ఆలూరు రూరల్, డిసెంబర్29, ప్రభాతవార్త:** ఆలూరు కేంద్రంగా పేరుమోసిన ఓ మందుల షాప్ నిర్వాహకులు డాక్టర్‌ను అడ్డంపెట్టుకుని జనరిక్ మెడిసిన్‌ను విక్రయిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. నమ్మకం ముసుగులో రోగులకు నకిలీ మందులు విక్రయించి ప్రజల ఆరోగ్యంతో మెడికల్ దందా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. అర్హతలేని వ్యక్తులు కొంత మంది మందుషాప్‌లో పనిచేస్తూ తమ ఇష్టానుసార రీతిలో రోగులకు మందులు ఇస్తున్నారని సమాచారం. ఎప్పటికప్పుడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెడికల్ షాప్‌లను తనిఖీ చేయాల్సి ఉండగా వారిచ్చే మామ్ముళ్ల మత్తులు తూగుతున్నారు. నమ్మకం ముసుగులో రోగులకు నకిలీ మందులు విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో మెడికల్ దందా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆ షాప్‌లో మందులు కొనుగోలు చేసే కొంత మంది వ్యక్తులు అక్కడ ఇచ్చే మెడిసిన్ ఎన్నిసార్లు వాడినా నయం కాకపోవడంతో ఇదే విషయాన్ని మెడికల్ షాప్ నిర్వాహకులకు తెలుపగా ఈసారి వేరే మెడిసన్ ఇస్తాను అవి వాడి చూడాలని మళ్లీ వారానికి ఇవ్వగా వాటితో కూడా జబ్బు నయంకాకపోవడంతో ఆ వ్యక్తి భయపడి డబ్బుతోపాటు సైడ్ ఎఫెక్ట్‌తో బాధపడాల్సి వస్తుందని తెలుసుకుని ప్రభుత్వ వైద్యుడిని సంప్రదించారు. ఈ వ్యవహారాన్ని ప్రభాతవార్తకు చేరవేసి అర్హతలేని కొంత మంది వ్యక్తులు మందుల షాప్‌లో పనిచేస్తూ తమ ఇష్టానురీతిలో రోగులకు మందులు ఇస్తున్నారని తెలిసింది. ఎప్పటికప్పుడు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేయాల్సి ఉందిపోయి వారు ఇచ్చే మామ్ముళ్లకు అలవాటుపడ్డారని సదరు మెడికల్‌షాప్ యజమాని ఒక ఎంబీబీఎస్ డాక్టర్‌ను పెట్టుకుని ఆ పేరుతో జనరిక్ మెడిసిన్ ఇస్తున్నారని ఆ రోగులు తెలిపారు. రోగులకు మందులు ఇస్తూ వాటిలో కొంత బిల్లు తగ్గిస్తున్నట్లు చెప్పి వారిని నిలువుదోపిడీ చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా మెడికల్‌షాప్ ఏర్పాటుచేసుకుని ఆలూరులో మెడికల్ దందా మరియు ప్రభుత్వ వైద్యుడిని తన గుప్పిట్లో ఉంచుకుని మెడికల్ దందాను జోరుగా నిర్వహిస్తున్నారు. ఆలూరులో నాలుగైదు మెడికల్‌షాప్‌లు అటాచ్‌గా ఓ వైద్యుడిని ఏర్పాటుచేసుకుని యాంటిబయాటిక్ మందులను ఎక్కువ రేట్లకు అమ్ముతూ రోగుల జేబులను ఖాళీ చేస్తున్నారు. సదరు వైద్యుడి వద్దకు వస్తున్న రోగుల బలహీనతను వారు ఆసరాగా చేసుకుని తాను రాసిన మందుల్లో అధిక ధరలు కలిగిన యాంటిబయాటిక్ మందుల్లో జనరిక్ మందులను, మార్కెట్ మందులను కలిపి రోగులకు అంటగడుతున్నారని సమాచారం. రోగులు కొనుగోలుచేసే మందులకు విధిగా బిల్లులు ఇవ్వాల్సిన మెడికల్ షాప్ యజమానులు ఆలూరులో ఏ రోజు బిల్లులు ఇచ్చిన దాఖలాలులేవు. ఆలూరు మండలంలోని కొన్ని మెడికల్ షాప్‌ల్లో వేరే వారి పేరుతో ఉన్న సర్టిఫికెట్లు పెట్టుకుని షాప్‌లు నిర వ్హిస్తూ దందా చేస్తున్నట్లు సమాచారం. అయితే కొన్ని షాపుల్లో ఎలాంటి అవగాహనలేని వ్యక్తులను కూర్చోబెట్టి పేషెంట్లకు మెడిసిన్ ఇస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**విచ్చలవిడిగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు :** ఆలూరు మండలంలో మెడికల్ షాప్‌లో విచ్చలవిడిగా షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ అమ్మకాలు చేపడుతూ రోగులను మరింత రోగగ్రస్తులను చేసేందుకు కారణమవుతున్నారు. ఎవరైనా వచ్చి ఫలానా టాబ్లెట్ కావాలని అడిగితే ప్రిస్కిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికి కొంత మంది యాజమానులు వాటిని తుంగలో తొక్కి సదరు వ్యక్తులు షెడ్యూల్ హెచ్ డ్రగ్స్ సైతం ఎలాంటి ప్రిస్కిప్షన్ లేకుండా అమ్ముతున్నారు. అలాగే లైంగిక సామర్థ్యం పెంచేందుకు వినియోగించే వయాగ్రా, ట్యాజిల్ వంటి మందులను విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు సమాచారం. మానసిక రోగులు వినియోగించే ఎసిటిలోప్రం డైజిఫామ్ కోనోజిఫామ్ ఆల్ఫాజోలమ్ వంటి మందులను కూడా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

**జిల్లా వైద్యాధికారి, డ్రగ్స్ అధికారులు ఏమి చేస్తున్నట్లు :** ఆలూరు మండల కేంద్రంగా ఇంత మెడికల్ దందా చేస్తున్నప్పటికి నియంత్రించాల్సిన జిల్లా వైద్యాధికారులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఏమి చేస్తున్నట్లని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆలూరు మండల కేంద్రంలో జిల్లా వైద్యాధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో వంటి అధికారులకు ఆలూరు మండలం వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావీస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెడికల్‌షాప్‌ల పై దాడులు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే..

## మైనర్ డ్రైవింగ్‌పై.. స్పెషల్ డ్రైవ్

### – మైనర్లు డ్రైవింగ్ చేస్తు పట్టుబడితే కఠిన చర్యలు

**నంద్యాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధిః**

నందా ్యల జిల్లా అధిరాజ్ సింగ్ రాణా అదేశాల మేరకు నంద్యాల డిఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచనలతో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జు గుప్తా ఆద్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది సహాయంతో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో 30 మంది మైనర్లు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించి వాహనాలు నడుపుచుండగా వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన తక్కువ వయసు వున్న వారందరిని వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున గుప్తా మైనర్లు డ్రైవింగ్ చేయడానికి అనుమతించడం వల్ల కలిగి తీవ్ర పరిణామాల గురించి మైనర్లు, తల్లిదండ్రులకు క్షుణ్ణంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో ఇటువంటి ఉల్లంఘనలు జరగకుండా తమ పిల్లలను పర్యవేక్షించడం మరియు మార్గనిర్ధేశం చేయడం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఎంవి చట్టంలోని నిబంధనల ఉల్లంఘించిన వారందరికి జరిమాన విధించడం జరిగిందన్నారు. రహదారి భద్రతను ప్రోత ్సహించడం, ఈవిధంగా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు తోడ్పడుతుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అభిప్రాయపడ్డారు.



## ఎస్‌పి చేతులమీదుగా అవార్డు అందుకున్న ఎస్‌బిఎస్‌ఐ



**మంత్రాలయం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మంత్రాలయం స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆదివారం జిల్లాఎస్‌పి బిందుమాధవ్ చేతులమీదుగా ప్రత్యేక అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఎస్‌ఐకు ప్రత్యేక అవార్డుతో పాటు క్యాష్ రివార్డును అందజేశారు. ఆదివారం కర్నూలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ఎస్‌ఐకు ఎస్‌పి అందజేశారు. రాబోయే రోజుల్లో కూడా విధినిర్వహణలో ఇదేసూ ్పర్తి కొనసాగించాలని ఎస్‌పి కోరారు.

## నేడు నగర పాలకలో సమస్యల



## ఆర్జీల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 29, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రజలు తమ కాలనీల్లోని ఉన్న స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ

**నంద్యాల, డిశంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి**

ఈ నెల 30వ తేదిన సోమవారము నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాల్లో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమము ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టరు గణియా .రాజకుమారి ఒక ప్రకటలో తెలిపారు. ప్రజా సమస్యల పరిస్కారానిక ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక గ్రివియన్స్ రెడ్రెన్సల సిస్టం కార్యక్రమానిక ఈనెల 3వ తేదిన ఉదయం 9.30నిమిషాలకు జిల్లా అదికారుల్దరూ హాజరు కావాలని చెప్పారు. అలాగే జిల్లా కేంద్రములోనే కాకుండా డివిజన్, నియోజక వర్గాలు, మండల కేంద్రాలో కూడా ఈ పిర్యాదులు స్వీకరించన్నుట్లు అమె చెప్పారు.



## కాలిబాట ప్రాంతాలను పరిశీలించిన ఈఓ శ్రీనివాసరావు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్29, ప్రబాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో పి బ్రవరి 19 నుండి మార్చి 1 వ తేది వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కాలి నడకన తరలివచ్చే భక్తుల కాలినడక ప్రాంతాలైన దామెర్లకుంట-పెద్దచెరువు ప్రాంతాలను శ్రీశైలదేవస్థానం ఈఓ యం. శ్రీనివాసరావు సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, అటవిశాఖ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలిబాటన వచ్చే భక్తులకు ఏర్పట్లపై ఆధికారులకు తగు సూచనలు చేసారు. ఈ సందర్బంగా ఈఓ మాట్లాడుతూ కాలిబాట మార్గంలో మంచీనీటిసదుపాయం, భక్తులు సేదతీరేందుకు చలువపందిళ్ల ఏర్పాటు, తాత్కలిక విధ్యుద్ధికరణ, అన్నదానం చేసే భక్త బృందాలకు దేవస్థానం అందించాల్సిన సహయసహకారాలు, కాలిబాట మార్గంలోని ఆయా ప్రదేశాలలో మార్గసూచికల ఏర్పాటు, వైధ్యశిభిరాల ఏర్పాటు మొదలైన వాటికి సంబందించిన అంశాలను పరిశీలించారు. దామెర్లకుంట-పెద్దచెరువు వద్ద గత సంవత్సరం కంటే కూడా అధనంగా చలువపందిళ్లు వేయాలని ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. జిల్లా వైధ్యశాఖ సమన్వయంతో అటవీమార్గంలో ఏర్పాటు చేయనున్న వైధ్యశిబిరాలలో అవసరమైన పూతమందులు, మాత్రలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని దేవస్థాన వైద ్య విబాగాన్ని ఆదేశించారు. అదే విధంగా నాగూలూటిలో కూడా జంగిల్ క్లియరన్స్, పైప్ పెండాల్స్, తాత్కలిక విధ్యుద్ధికరణ మొదలైన వాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో దేవస్థానం ఈఈలు ఎం. నరసింహరెడ్డి, పి. మురళీకృష్ణ, డిఈఈలు పి. చంద్ర శేఖర్‌శాస్త్రి, సుబ్బారెడ్డి, సహయ ఇంజనీర్లు రంగప్రసాద్, రాజేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు...



**: 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...**
**: న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల, డిశంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి**

కొద్ది రోజుల్లో 2024వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2025 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమోతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి అనగా 31122024 న ఈ క్రింది తెలిపిన నిభందనలను పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి. మరియు సిసి కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. నూతన సంవత్సర వేడుకలు ప్రజలందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేడుక కార్యక్రమాలు నిర్వహించే వారు మ్యూజిక్ సిస్టమ్ రాత్రి 10 గం.,ల తరువాత వాడరాదు (సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం). రాత్రి 10 గంటల తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టనున్నందున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు. హనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహానాలను నడిపే వారు, మైనర్లకు వాహానాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు. కతాయిలు మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్‌లపై చిందులు తొక్కే మందుబాబులను, ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమేరాలు మరియు డిజిటల్ కెమేరాలు ఉపయోగిస్తున్నాము. తిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. ల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని, నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా గారు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, డిసెంబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బోయ పెద్దయ్యను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం పరామర్శించారు. బోయ పెద్దయ్య శాంతిరామ్ ఆసుపత్రి నందు గుండెకు స్టంట్‌కు వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామానికి చేరుకుని బోయ పెద్దయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కాటసాని రామిరెడ్డి వెంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కోడూరు రామచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల... అప్రమత్తం

**– సీఐ గంగాధర్**

**గోనెగండ్ల డిసెంబరు 29 ప్రభాతవార్త**



సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ గంగాధర్ తెలిపారు. ఆదివారం సీఐ గంగాధర్ మాట్లాడుతూ ఏ బ్యాంకు వారు కూడా ఓటిపిలు అడగరాన్నరు. తెలియని వ్యక్తులు ఎవరు అడిగినా కూడా చెప్పకూడదన్నారు. ఎవ్వరికి షేర్ చేయకూడదన్నారు. డిజిటల్ అరెస్టులు అనేవి ఏమి లేవన్నారు. అవన్ని సైబర్ నేరగాళ్ల చేసే మోసాలన్నారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే ఆధిక మొత్తంలో డబ్బులు రెట్టింపు అవుతాయనే సైబర్ నేరాగాళ్ళ మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదన్నారు. నకిలీ లోన్ మాప్స్‌లో రుణాలు తీసుకోకూడదని తెలిపారు. ఏవరైనా సైబర్ నేరాల బారిన పడితే బాధిత,ప్రజలు 1930టోల్ నెంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాటు నేరాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయలని అన్నారు. అలాగే దొంగతనాలు, చోరీల్లో పోయిన సొత్తును పోలీసులు తిరిగి రాబట్టగలుగుతున్నారు. అందుకే అందరికి సైబర్ నేరాల విషయంలో జాగ్రత్త అవసరం అని తెలిపారు.

## దొంగతనం కేసుల్లో పురోగతి సాధించిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంసలు

**: పోలీస్ అధికారులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ**

కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 29, ప్రభాతవార్తః చైన్‌స్నాచింగ్ కేసులో దొంగతనం జరిగిన వెంటనే దొంగను పట్టుకున్నందుకు మరియు జాతీయ లోక అదాలత్‌లో కర్నూలు జిల్లాలో అత ్యధిక కేసులు పరిష్కరించినందుకు జిల్లా ఎస్పీ బిందుమాదవ్ కర్నూలు త్రీటౌన్ సిఐ పి శేషయ్య, ఎస్ఐ మన్మధ విజయ్, ఏఎస్ఐ ఓబులేసు, కానిస్టేబుళ్లు జాన్సన్, కృష్ణ, శ్రీనివాసులు, పరమేశుడు, ప్రభాకర్ మరియు లక్ష్మన్నలకు ప్రశంస పత్రాలు ఇచ్చి అభినందిచారు.



## ప్రజల కోసమే తాను పనిచేస్తా..!

**:- ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి**
**:- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**చిప్పగిరి, డిసెంబరు 29, ప్రభాతవార్త**



ప్రజల కోసమే తాను పనిచేస్తానని, ప్రజలకు సేవ చేయాలనే దృడ సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం ఎమె ్మల్యే విరుపాక్షి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వీరాభిమానిని, తాను మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి, సామాన్య ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పం తనలో కలిగి వైఎస్ఆర్ పాలనలో అభివృద్ధికి కృషి చేశానన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సా ఆర్‌కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండ కృషి చేశానన్నారు. దీంతో మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన సేవలను గుర్తించి ఆలూరు ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాడన్నారు. దీంతో నమ్మకాన్ని వమ్ము చేయకుండ తాను ప్రజల్లోకి వెళ్లి కనివిని ఎరుగని రీతిలో రాష్ట్రంలోనే ఆలూరు క్రియాశీలకం కావడంతో ఆలూరు నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని అన్నారు. ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైసిపి అధికారంలో లేనప్పటికీ తాను ఆలూరు ప్రథమ పౌరుడిగా, శాసనసభ్యుడిగా జిల్లా కలెక్టర్ తదితర అధికారులను కలిసి నిధులను తెప్పించుకుని అభివృద్ది చేస్తానన్నారు. ఆలూరు తాలుక ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు. తాను బ్రతికున్నంత కాలం ప్రజాసేవకు అంకితం అవుతానని తనకు కుట్రలు, కుతంత్రాలు తెలియవన్నారు. అభివృద్దే తన ధ్యేయమని ప్రజలే తన కర్తవ్యం అని అన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపు వైఎస్ జగన్ దే

**కర్నూలు రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్తః**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నువ్వే విద్యుత్ చార్జీలు పెంచి నువ్వే ధర్నాలు చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. జగన్ అవినీతి అసమర్థతవల్ల జరిగిన నష్టం అంతా ఇంత కాదు వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం ప్రజలపై వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థలపై పెరిగిన అప్పులు రూ.49,596 కోట్లు విటిపిఎస్ కృష్ణపట్నం ధర్మల్ ప్లాట్ల ఏర్పాటులో పోలవరం, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఏడాదికి 7 వేల మెగా వాట్ల సోలార్ పవర్ (సెకి) కోనుగోళ్ళతో మరియు జాప్యంతో నష్టం జరిగిందన్నారు. జేన్కో ప్యాట్లలో విద్యుత్ ఉత్పత్తులు తగ్గించడం వల్ల నష్టం జరిగిందన్నారు. 2019లో టిడిపి ప్రభుత్వం మిగులు విద్యుత్‌ను జగన్‌మోహన్‌రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందన్నారు. మిగులు విద్యుత్ పాలన ప్రారంభించే ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ వనరులు ఉన్న రాష్ట్రంలో నేడు ప్రధాన కారణం ముమ్మాటికి జగన్ అవినీతి కక్షసాధింపు విధానాలే కారణమన్నారు. ఐదు సంవత ్సరాల్లో 10 సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలపై 32 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. పోలవరం జల విద్యుత్ కేంద్రం 2021లో పూర్తిచేయకపోవడం వల్ల 4,735 కోట్లు నష్టం జరిగిందన్నారు. వీటి వల్ల రాష్ట్రంలో రాయలసీమ కోస్తాంధ్ర జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేదన్నారు. సెకి ఒప్పందం వల్ల విద్యుత్ సంస్థలకు ఏడాదికి 3850 కోట్లు వినియోగదారులపై భారంపడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల వృత్తుల వారికి ఉచిత విద్యుత్ ఇవ్వగలుతున్నది చంద్రబాబు అన్నారు. ఆక్వారైతులకు యూనిట్‌కు 1.50 పైసలకే ఇవ్వగలుగుతున్నామని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వెల్లడించారు.

## కొలిమిగుండ్లను కమ్మేసిన పొగమంచు

**కొలిమిగుండ్ల, డిసెంబర్29, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఆదివారం ఉదయం పొగమంచు(మొగిలి) కమ్ముకున్న వాతావరణం ఊటీని తలపించే విధంగా మారడంతో రహదారులు పొగమంచు వల్ల చీకటిమయంగా మారాయి. వాహనాలు చీకటిలో నడిపినట్లుగా లైట్లువేసుకుని నడపవలసిన పరిస్థితి కొలిమిగుండ్లలో ఏర్పడింది.



## పెట్రేగిపోతున్న సైబర్ నేరగాళ్లు....



- లింకు నొక్కారో ఖాతా ఖాళీ...
- ఖాతాల్లో మాయమవుతున్న నగదు
- రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ బాధితుల సంఖ్య
- బ్యాంకులు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- ఎక్కువగా మోసపోతున్నది అక్షరాస్యులే..

**హాలహర్వి, డిశంబర్28, ప్రభాతవార్త;** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోంది. గుర్తు తెలియని నంబర్ల నుంచి కాల్ చేసి మీకు బహుమతులు వచ్చాయని, మీ నంబర్‌కు కారు బహుమానం వచ్చిందని, మీ బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇవ్వండి అని అడిగిన వెంటనే కొంతమంది సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు ఇచ్చి మోసపోతున్నారు. సెల్ ఫోన్‌లో సైబర్ నేరగాళ్లు పంపించిన లింకు నొక్కిన వెంటనే ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ప్రజలు మాత్రం సైబర్ నేరాల బారిన పడి మోసపోతున్నారు. వివరాల్లోకి వెళితే....... మండలంలోని గూళ్యం గ్రామంలో ఇటీవల పొదుపు సంఘం సభ్యురాలు సైబర్ నేరాలకు గురయ్యింది. గుర్తు తెలియని నంబర్ల ద్వారా ఫోన్ చేసి మీకు రూ.2 లక్షలు బహుమతులు వచ్చాయని బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు వివరాలు ఇవ్వాలని అడిగిన వెంటనే ఆమె బ్యాంకు ఖఖతా నంబర్, ఆధార్‌కార్డు నంబర్ చెప్పింది. వెంటనే ఆమె ఖాతాలో ఉన్న రూ.30 వేలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. బాధితురాలు వెంటనే హాలహర్వి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇలా ఎంతోమంది మండలంలోని ప్రజలు సైబర్ నేరాలకు మోసపోయి డబ్బులు పోగొట్టుకున్నారు. మూడు నెలల కాలంలో మండలంలో దాదాపు 30 మందికి పైగా సైబర్ నేరాలకు గురై మోసపోయారు. సైబర్ మాయగాళ్ల ఉచ్చులో పడ్డారంటే వారు ఎంత చాకచక్యంగా మోసం చేస్తారో తెలుస్తోంది. పలు విధాలుగా సైబర్ నేరాలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త విధానాన్ని ఎంచుకున్నారు. ఫోన్ నంబర్‌లకు లింకు పంపి ఆ లింకు క్లిక్ చేయగానే ఖాతాల్లో నగదు మాయం చేయడం ఓ రకమైతే వీడియో కాల్ చేస్తూ దోపిడీకి పాల్పడడం మరో మోసమని బాధితులు వాపోతున్నారు. ఏదేమైనా సైబర్ నేరగాళ్ల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరోనా వైరస్ కంటే సైబర్ నేరాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు, పోలీసులు చెబుతున్నారు. ప్రతిరోజు పోలీసులు గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి– చంద్ర, హాలహర్వి ఎస్ఐ**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత ఖాతాల నుంచి ఉన్నపలంగా నగదు ఖాళీ అవుతున్నాయని ఇటీవల కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. సైబర్ నేరాల భరతం పట్టడానికి ఉక్కుపాదం మోపాం. ప్రజలు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తలు పాటించాలి. సెల్‌ఫోన్‌లలో కొత్త యాప్లఉ డౌన్‌లోడ్ చేయకూడదు. అలాగే ఓటీపీలు, ఆధార్‌కార్డు వివరాలు, బ్యాంకు ఖఖతా వివరాలు, సైబర్ నేరగాళ్లకు చెప్పకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు వీడియో కాల్ చేస్తే రిసీవ్ చేసుకోవడం సరికాదు. ఎవరైనా సైబర్ నేరాలకు మోసపోతే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలి.

# మార్కెట్ యార్డు చైర్మన్ పదవుల భర్తీకి నోటిఫికేషన్

**నంద్యాల, డిశంబరు 29, ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల జిల్లాలో ఉన్న 7 నియోజక వర్గాలలో ఉన్న మార్కెట్ యార్డు చైర్మన్ పదవులకు నోటిఫికేషన్ విడుదల అవుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదివారం తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 8 అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ ల నామినేటెడ్ చైర్మన్ పదవుల నియామకం చేయడానికి కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు . ఇందులో అయా నియోజక వర్గాల్లో ఉన్న పరిస్థితుల అదారముగా అళ్లగడ్డ మార్కెట్‌యాడు కమిటికి ఎస్సి ఉమన్‌కు కేటాయించారు. నంద్యాల మార్కెట్ యాడు చైర్మన్ పదవికి ఓసి జనరల్‌కు కేటాయించారు. అలాగే నందికోట్కూరు మార్కెట్ యాడు చైర్మన్ పదవి ఓసి నరల్ అత్మకూరు మార్కెట్‌యాడు చైర్మన్ పదవి ఓసి జనరల్‌కు కేటాయించారు. అలాగే బనగానపల్లె కమిటికి ఓసి జనరల్‌కే కేటాయించగా కోవెలకుంట్ల కూ ఓసి జనరల్‌కు కూటాయించారు, డోన్ మార్కెట్ కమిటికి బిసి ఉమన్‌కు కేటాయించారు. అలాగే పాణ్యం మార్కెట్ యాడు చైర్మన్ గిరి బిసి ఉమన్ కు కేటాయించామని కలెక్టరు ఒక ప్రకటనలో జారీ చేశారు. మొత్తం మీద నంద్యాల జిల్లాలో ఉన్న 8కమిటిలో రెండు బిసి మహిళలకు కేటాయించగా ఒకటి ఎస్సి మహిళకు కేటాయించారు. మిగతా 5కమిటిలు ఎసి జనరల్‌కు కేటాయించారు.